

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క, విప్ అడ్లూరి, కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు

## శాంతియుత వాతావరణం నెలకొల్పాలి

- రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ధర్మారం,మే 5: మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్ర ప్రభుత్వం హింసను హింసతో ఎదుర్కొనే విధానాన్ని పక్కన పెట్టి గిరిజన ప్రాంతాలలో శాంతియుత వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంత్రి సోమవారం ధర్మారంలో పర్యటించారు. మండల కేంద్రంలో బీటీ రోడ్డు, ఖిలావనపర్తిలో వంతెన నిర్మాణ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులతో చర్చలు జరపడం సాధ్యం కాదని, గతంలో మావోయిస్టులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. హింసను హింసతో ఎదుర్కోవాలనే సిద్ధాంతం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. మావోయిస్టులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించారనే పేర్కొనడం సరైంది కాదన్నారు. గతంలో మాజీ సీఎం వైఎస్సార్ శాంతి చర్చలకు చొరవ చూపారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, ఏఎంసీ చైర్మన్ రూప్లా నాయక్, డీపీవో వీర బుచ్చయ్య, తహసీల్దార్ ఎండీ వకీల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## పకడ్బందీగా పథకాలు అమలు

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి మే5: జిల్లాలో పకడ్బందీగా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. భూ భారతి, రెవెన్యూ సదస్సులు, రాజీవ్ యువ వికాసం, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు తదితర అంశాల వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం పై సుల్తానాబాద్ మండలం మినహా అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ధరణి చట్టం, భూ భారతి చట్టం మధ్య వ్యత్యాసాలను స్పష్టంగా రైతులకు వివరించామని పేర్కొన్నారు. ఈనెల 5–19 వరకు ఎలిగేడు మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం క్రింద భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తామని, రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తులను పూర్తిస్థాయిలో జూన్ 2 వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సుమారు 47 వేల దరఖాస్తులు వచ్చాయని, అర్హులను పారదర్శకంగా ఎంపిక చేస్తామని చెప్పారు. యాసంగి సీజన్‌లో జిల్లాలో 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 334 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇప్పటి వరకు 13,573 రైతుల నుంచి రూ. 240 కోట్ల విలువ చేసే 1.06 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. రూ.154 కోట్లు చెల్లించామని తెలిపారు. 5 వేల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 1940 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 700 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న 150 ఇండ్లకు నిధులు విడుదలైనట్లు తెలిపారు.

# తాగునీటి సౌకర్యం కల్పించండి



అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ దాసరి వేణు

పెద్దపల్లి, మే5: వేసవి దృష్ట్యా కలెక్టరేట్‌లో మంచి నీటి సౌకర్యం కల్పించాలని సందర్శకులు, ప్రజావాణికి వచ్చే అర్జీదారులు కోరుతున్నారు. పని దినాల్లో వివిధ పనులు నిమిత్తం, సోమవారం నిర్వహించే ప్రజావాణికి వందల సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. అందులో వృద్ధులు, వికలాంగులు, మహిళలు ఉన్నారు. కలెక్టరేట్‌లో కనీసం తాగు నీటి కల్పించకపోవటం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. తమ వెంట వాటర్ బాటిళ్లు తెచ్చుకుంటున్న.. బాటిల్ అయిపోగా, మళ్లీ నింపుకునేందుకు కలెక్టరేట్‌లో మంచి నీటి సౌకర్యం లేదని ప్రజావాణికి వచ్చే అర్జీదారులు విమర్శిస్తున్నారు. గతంలో జిల్లా అధికారులు వాటర్ బాటిళ్లు అందించారు. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. కనీసం ఎండకాలం పోయ్యే దాకా అయిన మంచినీటి సౌకర్యం కల్పించాలని అర్జీదారులు, సందర్శకులు కోరుతున్నారు.

**సమస్యలు పరిష్కరించాలి**

ప్రజావాణిలో అందిన ఫిర్యాదులకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పాల్గొని ప్రజల వద్ద నుంచి దరఖాస్తుల స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం చూపకుండా సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



సునీతను సన్మానిస్తున్న ఉపాధి హామీ కూలీలు

## నిరుపేద ఇంట్లో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

- తల్లి ఉపాధి కూలీని సన్మానించిన తోటి కూలీలు

ఓదెల, మే 5: గుంపుల గ్రామంలో ఓ నిరుపేద ఇంట్లో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి. రెక్కాడితే కాని డొక్కాడని ఆ కుటుంబానికి తల్లి తోడ్పాటుతో ఇద్దరు బిడ్డలు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. గుంపుల గ్రామానికి చెందిన శ్రీలేఖ, సౌమ్య ఇద్దరు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టారు. వివవరాలు ఇలా ఉన్నాయి. గట్టు సునీత–రాములుగౌడ్‌కు ఇద్దరు కుమార్తెలు. కాగా రాములుగౌడ్ గతంలోనే ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో కుటుంబ భారం సునీత పై పడింది. ఎలాంటి వ్యవసాయం, బతుకుదెరుకు ఆధారం లేదు. మనోధైర్యంతో ముందుకు సాగింది. వ్యవసాయం, ఉపాధి కూలీ పనులకు వెళుతూ ఇద్దరు బిడ్డలను ఉన్నతంగా చదివించింది. బిడ్డలు కూడా తల్లి కష్టాన్ని చూసి మంచి ఉద్యోగాలు సాధించాలనే పట్టుదలతో చదివారు. సౌమ్య పీఆర్ఏ ఈగా ఏడాది క్రితం ఉద్యోగం సాధించింది. శ్రీలేఖ యూనియన్ బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగం సాధించింది. తల్లి కష్టపడి ఇద్దరు బిడ్డలను ప్రయోజకులగా తీర్చిదిద్దిన తీరును ఉపాధి కూలీలు చూసి సోమవారం ఈజీఎస్ పని ప్రదేశంలో సునీతను సన్మానించారు. ఇది ఎందరో తల్లిదండ్రులకు స్ఫూర్తిని ఇస్తుందని పేర్కొన్నారు. ఇద్దరు పిల్లలను కూడా గుంపుల ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు చదివారు. ఆ తర్వాత బాసరలో ట్రిపుల్ ఐటీ చేశారు.

## ఆర్టీసీ సమ్మెను జయప్రదం చేయండి

గోదావరిఖని, మే 5: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7 నుంచి చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ఒక ప్రకటనలో కోరారు. ఆర్టీసీ ప్రభుత్వంలో వినీనంతో పాటు ఆర్టీసీ యూనియన్‌లను గుర్తించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న కార్మికుల పీఆర్సీలను చెల్లించాలని, 2017 పీఆర్సీకి సంబంధించిన ఏరియల్స్ ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రెండో పీఆర్‌సీ అమలు, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టీసీలో విలీనం చేయాలని, చేపడుతున్న సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

## వివాహిత ఆత్మహత్య



శారద (ఫైల్)

కాల్వశ్రీరాంపూర్, మే5: మల్యాల పరిధిలోని జగ్గయ్యపల్లెకు చెందిన ఉప్పుల శారద (23) సోమవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. శారద కొన్నేళ్లుగా మానసిక సమస్యలతో బాధపడుతున్నది. భర్త అజయ్‌కుమార్ శారద ను హాస్పిటల్‌కు తీసుకెళ్లినా నయం కాలేదు. దీంతో మనస్తాపానికి గురైన శారద ఇంట్లో ఎవరూ లేని సమయంలో తెల్లవారు జామున ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి రామస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు. మృతురాలికి కుమారుడు హిమాన్ష్ ఉన్నాడు.

## రసాయన ఎరువులు తగ్గించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్, మే5: వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి అధిక దిగుబడి పొందాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సూచించారు. ఊషన్నపల్లెలో సోమవారం నిర్వహించి రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. శాస్త్రవేత్తలతో కలిసి రైతులకు పలు సూచనలు ,సలహాలు ఇచ్చారు. వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలనారు. తక్కువ యూరియా వాడి, సాగు ఖర్చులు తగ్గించుకొని, వ్యవసాయ రంగాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. పొలంలో సేంద్రియ ఎరువులైన పశువుల పేడ వేసుకోవాలన్నారు. చివరి ఆయకట్టుకు సాగు నీరందించి రైతుల పంటలు కాపాడామన్నారు. కార్యక్రమంలో కూనారం వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త సిద్ధి శ్రీధర్, డీఏవో ఆదిరెడ్డి, ఏవో నాగార్జున, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ సర్పంచులు మల్లారెడ్డి, సదయ్య, సత్యనారాయణరెడ్డి, రైతులు ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాపై సమీక్ష

గోదావరిఖని, మే 5: గోదావరిఖని పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం సింగరేణి ఆర్జీ–1 ఆధ్వర్యంలో చేపట్టనున్న జాబ్‌మేళాపై సోమవారం ఆర్జీ–1 జీఎం కార్యాలయంలో జీఎం లలిత్‌కుమార్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జాబ్‌మేళాకు సంబంధించిన పనుల పురోగతి, ప్రణాళికలపై చర్చించారు. హైదరాబాద్‌కు చెందిన 80–100 ప్రైవేట్ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగులు పదో తరగతి నుంచి పీజీ, సాంకేతిక విద్య, ఇతర ఉన్నత విద్యనభ్యసించిన వారు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్సులతో ఆర్జీ–1 జీవీటీసీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9491144252లో సంప్రదించాలన్నారు. ఇక్కడ ఎస్వోటూ జీఎం గోపాల్‌సింగ్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, ఆంజనేయులు, ఆంజనేయ ప్రసాద్, వరప్రసాద్, లక్ష్మీప్రసాద్, లక్ష్మీరాజం, ధనలక్ష్మీబాయి, రాజేశ్ కుమార్, అశోక్‌రావు, శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

## సన్నవడ్లు కొనాలని ధర్నా

పెద్దపల్లి టౌన్, మే 5: కొనుగోలు కేంద్రాల్లో సన్నవడ్లు కొనాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఎదురుగా రాజీవ్ రహదారిపై ధర్నా చేపట్టారు. రైతులు సన్న రకం వడ్లు పండిస్తే బోనస్‌గా రూ. 500 చెల్లిస్తామని మాయమాటలు చెప్పి, ఇప్పుడేమో వడ్లు కొనడం లేదని మండిపడ్డారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానకు 17 వందల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, బాధిత రైతులకు పరిహారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సన్న రకం వడ్లు కొనుగోలు చేయాలని, రూ 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ బీజేపీ రాష్ట్ర నాయకులు శిరాలపు పర్వాతాలు, తంగేడ రాజేశ్వర్ రావు, నాయకులు వేల్పుల రమేశ్, పెంజర్ల రాకేశ్, కావేటి రాజగోపాల్, రాజం మహంతకృష్ణ, పోల్సాని సంపత్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాస్తారోకో చేస్తున్న నాయకులు

## మహిళా సంఘాలకు రెండు పెట్రోల్ బంకులు

పాలకుర్తి, మే 5: మండలంలోని స్వశక్తి మహిళా సంఘాలకు మంజూరైన రెండు పెంట్రోల్ బంకుల ఏర్పాటుకు డీఆర్డీవో కాళిందిని, డీపీఎం రజిని సోమవారం స్థలాన్ని పరిశీలించారు. మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా వేంనూర్, ధర్మారం ఎక్స్‌రోడ్డు ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి స్థల పరిశీలన చేసినట్లు డీఆర్డీవో తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం సదానందం, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో డీపీవో పర్యటన

ఎలిగేడు,మే 5 : జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య సోమవారం నర్సాపూర్‌లో పర్యటించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ఘన, ద్రవ, వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రం పనితీరు పరిశీలించారు. నర్సరీతో పాటు రోడ్ల వెంట ఉన్న మొక్కలకు నీటి సదుపాయం కల్పించాలని కార్యదర్శి లలితకు సూచించారు. ఆయన వెంట ఎంపీవో కిరణ్, గ్రామీణ సరఫరా మిషన్ భగీరథ సహాయక ఇంజినీర్ సంధ్య ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మంథని, మే 5: స్థానిక క్రీడా మైదానంలో మంథని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 120 మందికి ఉచితంగా షుగర్, బీపీ, 2డీ ఏకో పరీక్షలను నిర్వహించడంతో డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. పట్టణ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసిన హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నాంపల్లి రమేశ్, రావికంటి మనోహర్, కొమురోజు శ్రీనివాస్, వెల్పుల గట్టయ్య, గంధం ఆంజనేయులు, లక్కాకుల నాగరాజు, రావుల తిరుమల్, తాటి సమయ్య గౌడ్, సిలివేరి సతీష్, పోతరాజు సమ్మయ్య, వొడ్నాల శ్రీనివాస్, ఎక్కటి అనంతరెడ్డి, కొమురోజు మారుతి బర్ల సంపత్, బాసాని సాగర్, రాజిరెడ్డి హరీష్, దాసరి రాజేశం, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 10 లోపు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి, మే5: ఈడీసీ సెంటర్‌లో పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని డీఐసీ జనరల్ మేనేజర్ ఏ కీర్తి కాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ బ్యాంకు సకారంతో రాష్ట్ర ప్రభుత్వం ర్యాంప్ కార్యక్రమం కింద జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ వద్ద ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ సెంటర్ (ఈడీసీ) లను ఏర్పాటు చేస్తుందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసే ఈడీసీ కేంద్రాల వద్ద ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్‌ను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ మేనేజ్మెంట్ లేదా ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఆసక్తి అభ్యర్థులు ఈనె 10 లోగా దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఇతర వివరాల కోసం www.nimsme.gov.in అనే వెబ్ సైట్ లేదా కలెక్టరేట్‌లోని రూమ్ నెంబర్ 231లో డీఐసీ కార్యాలయంలో సంప్రదించవచ్చని సూచించారు.

## చలివేంద్రం ప్రారంభం

సుల్తానాబాద్, మే 5 : పరిణిత వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ బస్టాండ్ ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై శ్రావణ్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. ఏటా బస్టాండ్ ఎదుట చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహం తీర్చుతున్న వాటర్ ప్లాంట్ యాజమాని నారగోని శ్రీనివాస్‌ను ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో బైరగోని ప్రభాకర్, మేడి శ్రీధర్, సది తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Kolipaka Pavani, W/o Kolipaka Krishna (Old Name), H.No. 4-17/4, Chandrampet Sircilla Mandal, Rajanna Sircilla Dist., my Name is changing to Sandupatla Navya, W/o. Kolipaka Krishna (New Name) NTK-000

★Lokam Varsha, W/o Lokam Venkatesham (Old Name), H.No. 11-3-108/1, B.Y. Nagar, Sircilla Town and Mandal, Rajanna Sircilla Dist., my Name is changing to Sabbani Thirumala, W/o. Lokam Venkatesham (New Name) NTK-000

CHANGE OF NAME

★Koduri Vajravva alias Laxmi, W/o Koduri Laxmipathi, H.No. 9-2-9 Nehrunagar, Sircilla town and mandal, Rajanna Sircilla Dist., My name is changing to Koduri Vajravva W/o. Koduri Laxmipathi (New Name) NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

## భూసమస్యలపై దరఖాస్తులు సమర్పించాలి

ఎలిగేడు,మే 5 : రైతులు భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఎలిగేడు గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు. భూసమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూభారతి చట్టం ప్రకారం ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలిగేడు, ధూళికట్ట, బుర్హాన్‌మియాపేటలో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెరిగిందని, నాణ్యమైన ధాన్యాన్ని చివరిగింజవరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అనంతరం ఎలిగేడు మండలం శివపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు త్వరగా గ్రౌండ్ చేసుకొని పనులు ప్రారంభించాలన్నారు. బేస్మెంట్ వరకు పూర్తి చేసిన లబ్ధిదారులకు ప్రభుత్వం లక్ష రూపాయలు విడుదల చేస్తుందని తెలిపారు. ధూళికట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఇన్‌చార్జి ఆర్డీవో సురేశ్, తహసీల్దార్ బషీరొద్దీన్, అడిషనల్ డీఆర్డీవో రవికుమార్, ఎంపీడీవో భాస్కర్‌రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు గుర్తింపు




రత్నంను సన్మానిస్తున్న పోస్టల్ ఉద్యోగ సంఘ నాయకులు

ఓదెల, మే 5: కొలనూర్ గ్రామానికి చెందిన పోస్టల్ ఉద్యోగి మాటూరి రత్నం సామాజిక సేవలకు గుర్తించి రాష్ట్రస్థాయిలో సన్మానించారు. హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి జరిగిన ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర సర్కిల్ సమావేశంలో రత్నంను ఉద్యోగ సంఘాల నాయకులు సన్మానించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషితో పాటు సామాజిక సేవలో ముందున్నందుకుగాను శాలువాలతో సన్మానించారు. ఇందుకు గ్రామస్థులు రత్నంను అభినందించారు.

## సమ్మెకు సిద్ధం పోస్టర్ విడుదల

మంథని, మే 5: స్థానిక ఆర్టీసీ డిపోలో సమ్మెకు సిద్ధం పోస్టర్‌ను ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 7న నిర్వహించనున్న సమ్మె సన్నాహకాల్లో భాగంగా పోస్టర్ విడుదల చేసినట్లు తెలిపారు. అదే విధంగా డిపోలో జేఏసీని సైతం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. జేఏసీ చైర్మన్‌గా ఐలయ్య, కన్వీనర్‌గా కేకే.రెడ్డి, కో–కన్వీనర్లుగా సదయ్య, కృష్ణ, జనార్ధన్, ఖుతుబుద్దిన్, కేఆర్.రావు, అబ్బ, శివదర్శన్, పోచయ్య, జేడీ నాయక్, ఇంతియాజ్‌బేగం, జేఏసీ కో–చైర్మన్లుగా ఎడ్ల రమేష్, కోశాధికారి, మీడియా కన్వీనర్‌గా ఎండీ.మునీర్, ప్రచార కార్యదర్శులుగా రాజు, విజేందర్, రాజయ్య, గోపాల్, కుమార్‌ను ఎన్నుకున్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి మృతికి సంతాప సభ

ఫర్టిలైజర్‌సిటీ, మే 5: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజీ ప్రియదర్శిని ఆకాల మృతిపట్ల గోదావరిఖని బార్ అసోసియేషన్ సంతాప సభ నిర్వహించింది. ఈ మేరకు సోమవారం బార్ అసోసియేషన్ హాల్ సంఘం అధ్యక్షుడు తౌటం సతీశ్ ఆధ్వర్యంలో జరిగిన సంతాప సభలో స్థానిక న్యాయమూర్తులు, న్యాయవాదులు న్యాయమూర్తి ప్రియదర్శిని స్మరిస్తూ నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఇక్కడ ఆదనపు జిల్లా న్యాయమూర్తి టీ శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జీ జీవన్ సూరజ్ సింగ్, జూనియర్ సివిల్ జడ్జీలు నల్లాల వెంకటర సచిన్‌రెడ్డి, వెంకటేశ్ దుర్వ, స్వారిక, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిరిగి సంజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు దేశెట్టి అంజయ్య, సంయుక్త కార్యదర్శి ముచ్చకుర్తి కుమార్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి ప్రదీప్‌కుమార్, నాయకులు ఉమర్ సభా, గాదె శ్రీలత, తదితరులు ఉన్నారు.

**హైకోర్టు న్యాయమూర్తికి నివాళులు**

మంథని, మే 4: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రియదర్శిని మృతి చెందగా మంథని కోర్టులో సోమవారం నివాళులర్పించారు. ప్రియదర్శిని మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కోర్టులో నిర్వహించే కార్యకలాపాలను నిలిపి వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నాగులారపు కీర్తిసింహ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీఎల్ఎన్. హరిబాబు, ఉపాధ్యక్షుడు రఘోత్తమరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహేందర్‌రెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకర్ బోల్తా : కాంట్రాక్ట్ సూపర్‌వైజర్ మృతి



వికాస్ కుమార్(ఫైల్)

గోదావరిఖని, మే 5: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్ 1 పరిధిలో జీడీకే ఓసీపీ 5గనిలో సోమవారం సాయంత్రం ట్యాంకర్ బోల్తా పడిన ప్రమాదంలో బిహార్ రాష్ట్రానికి చెందిన కాంట్రాక్ట్ సూపర్‌వైజర్ వికాస్‌కుమార్(36)మృతి చెందాడు. ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులో ప్రైవేట్ ఓబీ పనులు నిర్వహిస్తున్న పీసీ పటేల్ కంపెనీలో పార్కింగ్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. హాలేజ్ రోడ్లో ప్రైవేట్ ట్యాంకర్ నడుపుతున్న క్రమంలో పెద్ద బండరాయి అడ్డుగా రావడంతో ట్యాంకర్ ఆదుపుతప్పి బోల్తా పడుతూ ఉండడంతో వికాస్ కుమార్ తన ప్రాణాలు కాపాడుకోవడానికి కిందకు దూకిన క్రమంలో ట్యాంకర్ వెనువైపు టైరు అతనిపై నుంచి వేగంగా వెళ్లడంతో వికాస్‌కుమార్ అక్కడిక్కడే మృతి చెందాడు. వికాస్ కుమార్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తుండగా, ట్యాంకర్ ఎందుకు నడిపాడో కారణాలు తెలియడం లేదు. ప్రమాదానికి గల కారణాలను ప్రవేటు ఓబీ కంపెనీ వెల్లండించడం లేదు. గోదావరిఖని టూటౌన్ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపట్టారు.

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి**

ట్యాంకర్ ప్రమాదంలో కార్మికుడి మృతి చెందిన విషయం తెలియడం తో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయ కులు సింగరేణి ఏరియా హాస్పి టల్‌లో మార్చురీలో వికాస్ కుమార్ మృతదేహాన్ని సందర్శించి నివాళుల ర్పించారు. ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ ప్రమాదంపై విచారణ వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో సింగరేణి అధికారులు, పీసీ పటేల్ కంపెనీ నిర్వాహకులు చెప్ప కుండా దాటవేయడం సరికాదన్నారు. సింగరేణి యాజమాన్యం విచారణ జరిపి కార్మికులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటి దాకా మృతదేహాన్ని దవాఖానలోనే ఉంచాలని, బాధిత కుటుంబానికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఏఐటీయూసీ ఆర్జీ–1 బ్రాంచీ కార్యదర్శి ఆరెల్లి పోశం, ఉపాధ్యక్షుడు మాదన మహేశ్, సహాయ కార్య దర్శి రంగు శ్రీను, నాయకులు బోగ సతీశ్‌బాబు, సిర్ర మల్లికార్జున్, గుర్రం ప్రభుదాస్, మానాల శ్రీనివాస్ ఉన్నారు.

**బిహార్ కార్మికుల ఆందోళన**

ఓసీపీ–5 గనిలో ట్యాంకర్ ప్రమాదంలో వికాస్ కుమార్ మృతి చెందగా బిహార్ కార్మికులు ఆందోళనకు దిగారు. గోదావరిఖని సింగరేణి ఏరియా దవాఖాన వద్ద అలజడి సృష్టిస్తున్నారు. పీసీ పటేల్ కంపెనీ నిర్వాకంతోనే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. బాధిత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వికాస్ మృతదేహాన్ని గోదావరిఖని ఏరియా ఆసుపత్రిలో ఉంచడంతో అక్కడ ఉద్రికత పరిస్థితులు నెలకొవడంతో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. పరిహారంపై అంగీకారం తేలితే తప్ప మృతదేహాన్ని ఇక్కడి నుంచి తరలించేది లేదని ఆందోళన కొనసాగుతుంది.

## నేత్రదానంతో మరో ఇద్దరికి చూపు

రామగిరి, మే 5: కొడుకు చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా సమాజ హితం కోసం ఆలోచించి తమ కుమారుడి నేత్రాలను దానం చేసి మరో ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగునింపారు వేముల రవిశంకర్–జయలక్ష్మీ దంపతులు. సెంటినరీకాలనీకి చెందిన వీరి కుమారుడు వసంత్‌కుమార్ ఆదివారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీనితో అతని కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. చెట్టంత ఎదిగిన కొడుకును కోల్పోయి ఇలాంటి పరిస్థితి ఉండి కూడా ఆ తల్లిదండ్రులు తమ కుమారుడి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ సభ్యులు టెక్నిషియన్ సాయంతో నేత్రాలను సేకరించి ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. ఆ తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్

పెద్దపల్లి, మే5:పెద్దపల్లి పురపాలిక పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు మున్సిపల్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 63031 27484 ఏర్పాటు చేశామని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ తెలిపారు. వేసవి దృష్ట్యా పట్టణ ప్రజలు మంచి నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఏమైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలన్నారు.

## సమ్మె వాల్‌పోస్టర్ విడుదల

గోదావరిఖని, మే 5: ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం జీడీకె 2,2ఏ ఇంక్లైన్‌లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ యూనియన్ ఆర్జీ–1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, అధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి, అన్నబోయిన శంకరన్న, పిండం సమ్మయ్య, తాళ్ల శ్రీనివాస్, బూరుల రాములు, దుర్గాప్రసాద్, నంది నారాయణ, సంతోశ్‌కుమార్, ఖాదే రవి, సంతోష్, బొడ్డుపల్లి రవి, ఓదెలు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రామగిరి, మే 5 : బేగంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2001–2002 బ్యాచి పదో తరగతి విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న నాటి రోజుల గుర్తు చేసుకున్నారు. ఆనాటి తమ సహ విద్యార్థులతో ఆత్మీయంగా పలకరించుకుంటూ ఎవరు ఎక్కడ స్థిర పడిపడ్డారో తెలుసున్నారు. రోజంతా ఆటపాటలతో ఆనందంగా విద్యా బోధన నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. హెచ్ఎం రాంరెడ్డి, ఉపాధ్యాయులు షేకు మస్తాన్, రాధాకృష్ణ, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.